

ఖానాపూర్ : ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు



ఖానాపూర్‌రూరల్ : నడింపల్లెలో ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు




# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- గడపగడపకూ నాయకులు
- కారు గుర్తుకు ఓటెయ్యండి
- జాన్సన్‌నాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి

ఖానాపూర్, నవంబర్ 22 : ఖానాపూర్‌లోని 1, 2, 3, 9 వార్డుల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని నాయకులు వ్యాపార సముదాయలు, హోటళ్లు, ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ మూడో సారి ముఖ్యమంత్రి కావడానికి ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ రాజేందర్, కౌన్సిలర్ కావలి సంతోష్, నాయకులు బక్కశెట్టి కిశోర్, గుగ్గిళ్ల రాజేందర్, ద్యావతి రాజేశ్వర్, జన్నారపు శంకర్, లక్ష్మణ్, మల్లేశ్, శివ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖానాపూర్ టౌన్, నవంబర్ 22 : ఏడో వార్డు విద్యానగర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, ఈవీఎంలపై ప్రజలకు అవగాహణ కల్పించారు. అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. వార్డు ఇంచార్జి ఎనుగందుల నారాయణ, మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, మురళి, సుమన్, పిరాజీ, వెంకట్ మహేంద్ర, రమేశ్, కిషన్, ప్రదీప్ పాల్గొన్నారు.

**నడింపల్లెలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 22 : మండలంలోని నడింపల్లె గ్రామంలో బీఆర్ఎస్ శ్రేణులు బీడీ కార్మికులు. కుల వృత్తుల వారి దగ్గరకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఇంటింటా తిరుగుతూ



దస్తురాబాద్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కారు గుర్తుకు ఓటువేయాలని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. కొడిమ్యాల వీరేశ్, కొక్కుల శేఖర్, అనిల్ యాదవ్, ఎక్కలదేవికుమార్ పాల్గొన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, నవంబర్ 22 : పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యక ర్తలు ప్రచారాన్ని నిర్వహించారు.కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గొడిసెర్యాల గ్రామంలో జడ్పీటీసీ ప్రచారం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ మాటలను నమ్మవద్దు**

ఇంద్రవెల్లి, నవంబర్ 22 : కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు చేస్తున్న మోసపూరిత మాటలను ప్రజలు నమ్మడం లేదని పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్ డోంగ్రే అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బుద్ధానగర్, భీంనగర్, మిలింద్‌నగర్, ప్రభుద్ధనగర్, బజార్‌గల్లీ, హనుమాన్‌నగర్, రాంనగర్, సాయినగర్, ఎస్సీకాలనీలోని, ప్రధాన వీధుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ షేక్ సుఫియాన్, మండల ప్రధాన కార్యదర్శి కనక హనుమంత్ రావ్, ఆరెల్లి రాందాస్, మహ్మద్ అబ్దుల్ అమ్జద్, సర్పంచ్‌లు కోవ లాల్ షావ్, జాదవ్ లఖన్‌సింగ్, తుంరం లక్ష్మణ్, ఏర్మ జాకేశ్వర్, రాథోడ్ రాంచందర్, ఆడే విజయ, ఎంపీటీసీలు కోవ రాజేశ్వర్, మడావి భీంరావ్, మండల కోఆప్షన్ సభ్యులు మీర్జా జిలానీబేగ్, ఇంద్రవెల్లి ఉపసర్పంచ్ గణేశ్‌టేహరే, ధనోరా(బీ) మాజీ సర్పంచ్ జాదవ్ జమునానాయక్, నాయకులు గణేశ్ డోంగ్రే, కనక తుకారాం, నర్వట్ల విజయ్ కుమార్, సోయం భీంరావ్, పరశురాం నాయక్, రోహిదాస్, ప్రకాశ్, రాంషావ్, హరి దాస్, కోరెంగా సుంగు పటేల్, సుంకట్‌రావ్, శివాజీ, ప్రకాశ్, శ్రీనివాస్, శ్యామ్ కేంద్రే, రాంనివాస్, ధర్మ, తదతరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

కడెం, నవంబర్ 22 : ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, అభ్యర్థి జాన్సన్ నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఏపీపీ ఎస్సీ మాజీ సభ్యుడు పైడిపల్లి రవీందర్‌రావు పేర్కొ న్నారు. పలు గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం కడెం హరిత రిసార్ట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కన్నాపూర్, పెద్దూర్, కొండుకూర్, పాండ్వాపూర్, అంబారి పేట, నవాబు పేట, లక్ష్మీపూర్, కల్లెడ, దోస్తనగర్ గ్రామాల్లో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచా రాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రావు, దానవేణి వెంకటేశ్, పల్లె నర్సింహ రెడ్డి, కుమ్మరి భూమన్న, కోల గంగన్న, అడిదేల రాజన్న, గంగమల్లు యాదవ్, మదనచారి, దొమ్మటి లచ్చన్న, రాజమౌళి, వీరయ్య, సమ్మెటి రాజన్న పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు**

కడెం, నవంబర్ 22 : లింగాపూర్ గ్రామానికి చెందిన దాదాపు 50 మందికి పైగా యువకులు బుధవారం జాన్సన్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి అభ్యర్థి జాన్సన్‌నాయక్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు ముత్తినేని శివయ్య, కసుల రాజేశ్, మదాసు జేలేందర్, కమ్మల స్వామి, అతిక్, నాయకులున్నారు. కన్నాపూర్ గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు రవీందర్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు సుధాకర్‌రావు, దానవేణి వెంకటేశ్, పల్లె నర్సింహరెడ్డి, కుమ్మరి భూమన్న, కోల గంగన్న, అడిదెల రాజన్న, గంగమల్లు యాదవ్, మదనచారి, దొమ్మటి లచ్చన్న, రాజమౌళి, వీరయ్య, సమ్మెటి రాజన్న ఉన్నారు. మండల కేంద్రంతో పాటు, పెద్దూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జొన్నల చంద్రశేఖర్, జడ్పీ కో–ఆప్షన్ రఫీక్‌హైమద్, సర్పంచ్ అనూష, ఉపసర్పంచ్ ఆజాం, నాయకులు లక్ష్మణ్, హైమద్, బోయిని మంగ, ముబారక్, కే రవి, చిటేటి ముత్తన్న, నల్లగొండ, సపావత్ రవి, గౌసొద్దీన్, కలీం, హాసీబ్, జాడి నర్సయ్య, బొర్లకుంట రాజేశ్, కత్తెరపాక శేఖర్, జీల నాగరాజు, వరుణ్, సయ్యద్ షకీల్, వేణు నాయక్, భూక్యా శేఖర్, లావుడ్య గంగన్న, రమేశ్‌నాయక్, ఎండీ అష్ను, సయ్యద్ కౌసర్, నుస్రత్, ఆర్ల రాజేశ్వరి కరుణ, నాయకులు పాల్గొన్నారు.

**ఉట్నూర్ మండలంలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 22 : లక్కారం గ్రామంలో నాయకులు ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి భుక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని కోరారు. ఉప సర్పంచ్ కోల సత్తన్న, నాయకులు సెడ్మకి సీతారాం, భూమన్న, మక్బుల్, బలవంత్, భక్తు రాజన్న, ముంజం అనుదీప్, గంగేశ్వర్, పోసక్క, బబిత, రంజనాబాయి, దూట మహేందర్, సాజిత్ సిద్ధికి, గంగరాజు, మల్లయ్య, సురేశ్, కేషవ్, ఆశన్న, గవాస్కర్, శ్రీనివాస్, ప్రశాంత్, మోహన్ నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు. హస్నాపూర్‌లో జాదవ్ అజయ్ ప్రచారం చేశారు.



ఇంద్రవెల్లి : మండలకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కడెం : రవీందర్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరిన యాదవ సంఘం నాయకులు



కడెం : ర్యాలీగా వస్తున్న కార్యకర్తలు

# తెలంగాణకు సీఎం కేసీఆర్ అవసరం

ఖానాపూర్, నవంబర్ 22 : తెలంగాణ ప్రజల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాగుతుందని ఎన్ఆర్ఐ, ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్ కుర్మాచలం అనిల్ పేర్కొన్నారు. బుధవారం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ నివాసంలో విలేక రులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పాటు పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. 10 హెచ్‌పీ మోటర్లతో మూడు గంటల కరెంటు చాలని అవగాహన రహిత్యంతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మితే మళ్లీ 50 ఏండ్లు వెనక్కి పోవాల్సిందేనని పేర్కొన్నారు. కేసీఆర్ అశీర్వాదంతో ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చిన భూక్యా జాన్సన్ నాయక్‌ను ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎన్నారైలు హైమాద్ షేక్, రాకేశ్ పటేల్, నర్సయ్య, మారుతి, కుంబోజి, తేజ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫిల్మ్ డెవలప్‌మెంట్ చైర్మన్ కుర్మాచలం అనిల్